ఆంధ్రప్రభ

# అందరికీ వైద్యవిద్యే మెడికో అబ్రాడ్ లక్ష్యం

- వైద్య విద్య ఎంపికలో అత్యుత్తమ ఛాయిస్
- వైస్ డీన్ ఇహార్ పాల్ట్ సా



సదస్సులో మాట్లాడుతున్న ఇహార్ పాల్ట్ సా

తిరుపతి హెల్త్, జూన్ 20 (ప్రభన్యూస్)

అందరికీ అందుబాటులో వైద్యవిద్యనందించడమే మెడికో అబ్రాడ్ సంస్థ ముఖ్య ఉద్దేశమని ప్రతి మధ్యతరగతి కుటుంబంలో ఒక డాక్టర్ కావాలనే లక్ష్యంతో విదేశాల్లో విద్యాభ్యాసాన్ని ప్రోత్సహిస్తూ వందలాదమంది విద్యార్థులు డాక్టర్లు కావాలనే ఆశయంతో మెడికో అబ్రాడ్ సంస్థ ముందుకెళ్తున్నదని గోమెల్ స్టేట్ మెడికల్ యూనివర్శిటీ వైస్ డీన్ ఇహార్ పాల్ట్ సౌ తెలిపారు. మెడికో అబ్రాడ్ సంస్థ మేనేజింగ్ పార్టనర్ రాజారాం అధ్యక్షతన బుధవారం ఓ హోటల్‌లో జరిగిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియాలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంనుండి తెలుగు విద్యార్థులు వైద్య విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. అన్ని విధాలైన క్లినికల్ ఎక్స్‌పోజ్ ఎక్కువగా కన్పిస్తున్నాయని, దేశ విదేశాల్లో ఇక్కడ వైద్యవిద్యనభ్యసించేవారు వివిధ దేశాల్లో స్థిరపడ్డారని, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసిస్తున్నారన్నారు. గోమెల్ స్టేట్ మెడికల్ యూనివర్శిటీ బెలూరస్‌లోని రెండవ అతిపెద్ద నగరమైన గోమెల్‌లో 1990లో స్థాపించబడిందని, 5 క్యాంపస్ బిల్డింగ్‌లు, 36 వైద్య విద్య విభాగాలు, 25 స్పెషాలిటీలు, 370 పైగా ప్రొఫెసర్స్, లెక్చరర్లతో, ప్రాక్టికల్స్ కై 5000 బెడ్స్ సామర్థ్యంతో 18 క్లినిక్స్, డిజిటల్ లైబ్రరీ, సెంట్రల్ రీసర్చ్ లేబొరేటరీలతో కూడి, ఆధునిక పరికరాలు, సౌకర్యాలతో ఉన్నత ప్రమాణాల వైద్యవిద్యను అందిస్తూ యూరప్‌లోని ప్రఖ్యాత యూనివర్శిటీల పంక్తిలో చేర్చబడింది. ఈయూనివర్శిటీ జపాన్, స్కాట్ లాండ్ దేశాల్లోని యూనివర్శిటీలతో ఆర్థిక, విద్యాపరమైన సహాయ సహకారాలు, ఇటలీ, రష్యా, జపాన్ దేశాల ప్రొఫెసర్లతో ఆన్‌లైన్ లెక్చర్లు, ఇంగ్లాండ్, జర్మని, పోలండ్ దేశాలతో రీసర్చ్ రంగంలో సహకారం వంటి ప్రత్యేకతలు కల్గివుందన్నారు. నేటికి 26 దేశాలనుండి 540 మంది విద్యార్థులు వైద్యవిద్యనభ్యసిస్తున్నారన్నారు. ఈ యూనివర్శిటీలో మొత్తం 6 సంవత్సరాలకుగాను 22 లక్షల రూపాయలు ఖర్చుకాగా, ఫీజును సెమిస్టర్ పరంగా కట్టుకునే వెసులుబాటు వున్నదని, మధ్యతరగతిఆదాయ వర్గాల అందుబాటులో ఖర్చులో సెమిస్టర్ పరంగా కేవలం రూ. 1.46 లక్షల స్తాయిలో ఫీజుతో బెలూరస్‌లోని గోమెల్ స్టేట్ మెడికల్ యూనివర్శిటీ భారత విద్యార్థులకు అత్యుత్తమ ఎంపికగా నిలిచిందన్నారు. అనంతరం రాజారాం మాట్లాడుతూ వైద్య విద్య నేర్పడంలో ఐదారు దశాబ్ధాల అనుభవం గల బెలూరస్ మెడికల్ యూనివర్శిటీలు ఇంగ్లీషు మీడియం వైద్యవిద్య బోధనలో తమ ప్రత్యేకతను చాటుకుంటున్నాయి. గవర్నమెంట్ నుండి పూర్తి స్థాయిలో ఆర్థిక సహాయం, సకల సదుపాయాలు పొందటం వలన అత్యాధునిక వైద్యపరికరాలు, లేబరేటరీలు, హాస్పిటల్స్ కలిగివుండి, ఉత్తమ బోధనా ప్రమాణాలను చేకూరుస్తాయని, గవర్నమెంట్ పర్యవేక్షణలోని ప్రభుత్వ యూనివర్శిటీలు తల్లిదండ్రులకు పూర్తి భరోసాగా నిలవగలవన్నారు. ఈ సదస్సులో ఎస్వీ మెడికల్ కాలేజి వైస్ ప్రిన్సిపాల్, అశోక్‌కుమార్, రుయా ఆర్ఎంఓ శ్రీహరి, ఎస్వీయూ రిటైర్డు ప్రొఫెసర్ సింహాచలం, మైక్రో అబ్రాడ్ డైరెక్టర్ లావణ్య, విఆర్ రావ్, తిరుపతి కోఆర్డినేటర్ జంగిల గోపి, హేమాద్రి, నరేంద్ర, ప్రియ వైద్య విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేనేజింగ్ పార్ట్‌నర్ రాజారాం

Page No:- 8, Date: 21/06/2018, Thursday, Chittoor Edition